విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 16, ఫిబ్రవరి 2025

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా నంద్యాల ఎన్టీఆర్ షాదీ ఖానా నందు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, చెత్త కుప్పలు లేని సమాజం కోసం అందరమూ కృషి చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ సాధనలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి ఫరూక్ కోరారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఎన్టీఆర్ షాదిఖానా చైర్మన్ అక్బర్ బాష, కౌన్సిలర్లు నాగార్జున, పురంధర్ కుమార్, టిడిపి నాయకులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆత్మకూర్ రూరల్: పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు స్వచ్ ఆంధ్ర స్వచ్ దివస్ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ రఘురామాచార్యులు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రఘురామాచార్యులు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకమైన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా గొప్ప విషయమన్నారు.

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణ పరిధిలోని ఎక్సైజ్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీఐ తక్కి బాష అన్నారు. శనివారం ఎక్సైజ్ కార్యాలయం లో తన సిబ్బందితో కలిసి పచ్చదనాన్ని పెంచడం జరిగింది. తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా ఉంచుకోవాలని కార్యక్రమాన్ని చేపట్టారు.

విశాలాంధ్ర - వెలుగోడు : స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వెలుగోడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని గదులను, కార్యాలయ పరిసరాలను, వెలుగోడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ రెడ్డి , స్వయంగా పాల్గొని, విస్తరణ అధికారి, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తో కలిసి శుభ్రం చేయించడం జరిగినది. స్వచ్ఛ ఆంధ్ర - స్వప్న ఆంధ్ర పోగ్రాం ప్రాధాన్యతను వివరించి అందరూ శుభ్రతను పాటించాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో, వెలుగోడు గ్రామపంచాయతీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు.

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలని టిడిపి మండల కోఆర్డినేటర్ ఎంవి శివరామిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కోటపాడు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి అమరావతి, సిబ్బందితో కలిసి ఇంటింటికి తడి, పొడి చెత్తకు సంబంధించిన రెండు ప్లాస్టిక్ డబ్బాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

విశాలాంధ్ర - చాగలమర్రి : పరిసరాల పరిశుభ్రతకు అందరు కృషి చేయాలని జిల్లా బిసి సంక్షేమ అధికారి, మండల ప్రత్యేక అధికారి ముస్తాక్ అహమ్మద్, తహశీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్, ఈఓపిఆర్డి తాహీర్‌హుసేన్‌లు తెలిపారు. శనివారం పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు.

విశాలాంధ్ర - బనగానపల్లె: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మిట్టపల్లి, కాపులపల్లె గ్రామ సర్పంచ్ ఎదమ కంటితులసి రెడ్డి అన్నారు. మండలంలోని మిట్టపల్లి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని సర్పంచ్ యదమ కంటి తులసి రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డిఈ మధుసూదన్, ఎఈ సాయి కృష్ణ, పంచాయతీ సెక్రెటరీ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

విశాలాంధ్ర -అవుకు: మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత మనపైనే ఉంది అని ఎస్సార్బీసీ సూపర్డెంట్ బజారప్ప అన్నారు. అవుకు పట్టణంలోని ఎస్ఆర్బిసి కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ విజన్ 2027 కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణంలో సూపరిండెంట్ బజారప్ప ఆధ్వర్యంలో మొక్కలను తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు.

విశాలాంధ్ర - శిరివెళ్ల: శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ అశ్విని కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం ముమ్మరంగా నిర్వహించారు. డ్వామా పిడి, ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప, తహశీల్దార్ పుష్పకుమారి, ఈఓపిఆర్డి శ్రీనివాస శర్మ సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర ఇతర అధికారులు ప్రజా ప్రతి నిధులు గ్రామ ప్రముఖులు హాజరయ్యారు. శిరివెళ్ల గ్రామ పంచాయతీ నుండి ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు.

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నంద్యాల జిల్లా క్రీడా శాఖాధికారి ఎంఎస్ వి.రాజు అన్నారు. శనివారం పట్టణంలోని కేవికే స్టేడియంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరైయారు.

సచివాలయాల కార్యదర్శుల మధ్య వాగ్వాదం

విశాలాంధ్ర-రుద్రవరం: మండల కేంద్రం లోని మొదటి గ్రామ సచివాల యంలో శనివారం గ్రామ సచివాలయాలలో కార్యదర్శుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే మండల కేంద్రంలోని మొదటి సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి సుబ్బారావుకు డిడివోగా ఉన్నతాధికారులు బాధ్యతలను అప్పజెప్పారు. దీంతో ఆయన రెండవ, మూడవ సచివాలయాలలో సిబ్బంది విధులపై పరివేక్షణ చేస్తున్నారు. ఇందులో భాగంగానే మూడవ సచివాలయ కార్యదర్శి మల్లికార్జున రెడ్డికి ఆయన పరిధిలో ఉన్న ఇంటి పన్ను వసూలు చేయాలని సూచించారు. ఇందుకు ఇంటి పన్నుల వసూలపై నిర్లక్ష్యం వహిస్తున్నారన్న దానిపై ఉన్నతాధికారులకు మల్లికార్జున రెడ్డిపై ఫిర్యాదు చేశారు. సచివాలయ విధులకు సంబంధించిన లాగిన్ నుండి తొలగించడంతో ఆగ్రహించిన కార్యదర్శి మల్లికార్జున రెడ్డి తనను ఎందుకు లాగిన్ నుండి తొలగించారని వాగ్వాదానికి దిగారు. దీంతో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి కార్యదర్శి సుబ్బారావును దుర్భాషలాడినట్లు డిడిఓ సుబ్బారావు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని డిడిఓ సుబ్బారావు తెలిపారు.

మరుగుదొడ్ల వేలం రూ.11.65 లక్షలు

విశాలాంధ్ర-బనగానపల్లె: మండల పరిధిలోని యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నందు చేపట్టిన మరుగుదొడ్ల నిర్వహణ టెండర్ ముగిసిందని ఆలయ ఈవో బి చంద్రుడు తెలిపారు. ఆలయ ప్రాంతంలో మార్చి ఒకటో తేదీ నుండి 2026 ఫిబ్రవరి 28 వరకు మరుగుదొడ్లకు సంబంధించి నిర్వహించిన బహిరంగ వేలంలో పాతపాడుకు చెందిన మధు సుధాకర్ రూ.11.65 లక్షలకు దక్కించుకున్నాడు. తనిఖీ అధికారి హరిచంద్రారెడ్డి, ఉప సర్పంచ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను కాపాడాలి : సీపీఐ

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: మండలంలో నెలకొన్న ప్రజల సమస్యలను పరిష్కరించాలని నిరుపేదలకు ఇళ్ల స్థలాలతో పాటు రోడ్ల మరమ్మతులు చేయించాలని మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు, మండల నాయకులు పుల్లయ్య నాగన్నలు కోరారు. శనివారం జూపాడు బంగ్లా మండలంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్యకి సిపిఐ జిల్లా వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూపాడుబంగ్లా మండలంలో చాబోలు, 80 బన్నూరు, సిద్దేశ్వరం గ్రామల దళిత గిరిజనులకు ఇళ్ల స్థలాలపై జూపాడు బంగ్లా గ్రామంలో స్థలం కేటాయించాలని ప్రతి కుటుంబానికి మూడు సెంట్లు ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కబ్జాకు గురైన గ్రామ కంఠం భూములను రక్షించాలని వాటిపై విచారణ చేసి పేదలకు పంపిణీ చేయాలని వారు అన్నారు. మల్లెం నుండి భాస్కరాపురం వరకు రోడ్డు కుంతల మయమై, చెడిపోయిందన్నారు. తక్షణమే నిర్మాణం చేపట్టాలని వారు వివరించారు. జూపాడు బంగ్లా గ్రామంలో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురయ్యాయని, వాటిపై విచారణ జరిపించి స్వాధీనం చేసుకోవాలన్నారు. భాస్కరపురం, తంగడంచ పొలిమేరలో ఉన్న మెట్ట ప్రాంతాలకు కృష్ణనది ద్వారా పొలాలకు నీరు అందించాలన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములై పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి సిబ్బందిని ఆదేశించారు. శనివారం మధ్యాహ్న సమయంలో నంద్యాల పట్టణం కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్‌లు పాల్గొన్నారు. డిఆర్ఓ రామునాయక్, ఏఓ రవికుమార్, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది, కలెక్టరేట్లో ఉన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్న వారందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ మొదలుకొని అన్ని సెక్షన్ల గదులను పరిశుభ్రం చేయడంతో పాటు కలెక్టరేట్ కార్యాలయ పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కలెక్టరేట్ పరిసరాలలో ఉన్న చెత్తను, ప్లాస్టిక్‌ను ఏరి వేసి శ్రమదానం చేశారు. తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలు విడివిడిగా వేరు చేయడం ముఖ్యమన్నారు. ఇందులో భాగంగా ఆకుపచ్చ డస్ట్ బిన్‌లో తడి చెత్తను, నీలం రంగు డస్ట్ బిన్‌లో పొడి చెత్తను, ఎరుపు రంగు డస్ట్ బిన్‌లో ప్రమాదకర, రసాయనిక వ్యర్థాలను వేసి,చెత్త సేకరణకు వచ్చే పారిశుద్ధ కార్మికులకు అందజేయాలని సూచించారు.

నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులు చూస్తూ ఊరుకోం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ కార్యకర్తలు, నాయకులపై దాడులు చేస్తూ, అన్యాయంగా వ్యవహరిస్తున్నారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని శ్రీశైలం, నంద్యాల మాజీ ఎమ్మెల్యేలు శిల్ప చక్రపాణి రెడ్డి, శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. శనివారం ఎస్డిపిఓ మంద జావలి ఆల్ఫోన్స్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శ్రీశైలం, నంద్యాల నియోజకవర్గాల్లో ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితిని తెలిపారు. వైసీపీ కార్యకర్తలు, నాయకులపై టిడిపి నాయకులు దాడులు చేస్తూ పోతుంటే తాము చూస్తూ ఊరుకోవడానికి సిద్ధంగా లేమని, టిడిపి అరాచకాలను అడ్డుకుంటామని, ఎంతదాకా అయినా సిద్ధంగా ఉన్నామని వారన్నారు. శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు మండలం చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త, రైతు పుల్లయ్య తనను టిడిపి నాయకులు రామలింగారెడ్డి ఎమ్మెల్యే ప్రోద్బలంతో వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ పురుగుల మందు సేవించి, ఆత్మహత్యయత్నానికి పాల్పడుతూ సెల్ఫీ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం తెలిసిందే. ఈ ఘటనలో పుల్లయ్య ప్రాణాపాయ స్థితికి చేరుకోవడంతో హాస్పిటల్లో చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి బాధితున్ని హాస్పిటల్లో కలిసి పరామర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలోని రైతు, వైసీపీ కార్యకర్త పుల్లయ్యను ఎమ్మెల్యే ప్రోద్బలంతో టిడిపి నాయకులు వేధింపులకు గురి చేస్తున్నారని, దానిని తాళలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం ఎంతో బాధాకరమన్నారు. శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఇళ్లపై టిడిపి నాయకులు దాడులు చేశారని, ఇది దుర్మార్గమైన చర్య, చట్టం ఎవరికి చుట్టం కాకూడదని, చట్టాన్ని ఎక్కడైనా అలసత్వం లేకుండా సంబంధిత అధికారులు అమలు చేయాలని, తప్పు ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ కార్యకర్తలను అనుబంధంగా ఉన్న నాయకులను వేధింపులకు గురి చేస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో వైసీపీ నాయకులపై, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయన్నారు. అన్యాయాన్ని అణచివేసేందుకు పోలీసులు కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ కృష్ణారెడ్డి, గన్ని కరీం, సోమశేఖర్ రెడ్డి పార్థుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సాధించాలని ఎంఈఓ అబ్దుల్ కలాం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల యందు క్లస్టర్ సమావేశాన్ని ఆయన అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా క్లస్టర్ సమావేశాలను నిర్వహిస్తుందన్నారు. విద్యాశాఖ ఇచ్చే సూచనలను మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. అందరూ సమిష్టిగా కృషి చేస్తేనే విద్యారంగం బలోపేతం అవుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. విద్యా రంగంలో చోటు చేసుకుంటున్న పలు ఆధునిక సాంకేతిక బోధనలను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకునేలా ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా కొనసాగాలన్నారు. రీసెర్చ్ పర్సన్స్ వారి సేవలను ప్రధానోపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. మండలంలో కొలిమిగుండ్లతో పాటు అంకిరెడ్డిపల్లి, తిమ్మ నాయునిపేట జడ్పీ పాఠశాలలో క్లస్టర్ సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. క్లస్టర్ సమావేశంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, పాఠశాల కమిటీ చైర్మన్ లు, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

వంకరగా ఉన్న విద్యుత్ స్తంభాలను బాగు చేయాలి

విశాలాంధ్ర-నందికొట్కూరు: కర్నూలు నుండి విజయవాడ కు నూతనంగా ఏర్పాటు చేసిన హైవే పక్కన ఉన్న విద్యుత్తు స్తంభాలు వంకరగా ఉన్నా హైవే అధికారులు మాత్రం పట్టీపట్లు ఉన్నారు. నందికొట్కూరు నియోజవర్గ పరిధిలో బ్రాహ్మణ కొట్కూరు వద్ద ఈ విధంగా ఉంది. హైవే కాంట్రాక్టర్లు లాభాల కోసం జేబులు నింపుకునే ఫలంగా నెలలు గడవకముందే కొత్తగా వేసే హైవేపై విద్యుత్ స్తంభాలు ఒరిగి పోవడం జరిగింది. వందల కోట్ల రూపాయలు టెండర్లు పాడి విద్యుత్ స్తంభాలు నిబంధనల ప్రకారం సిమెంట్ కాంక్రీట్ చేయాల్సిన పద్ధతిలో వేయకపోగా విద్యుత్ అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్ల అప్పుడే విద్యుత్ స్తంభాలు ఒరిగిపోవడం తో హైవే అధికారులు నిర్లక్ష్య వైఖరిగా కనపడడం జరుగుతుంది. ప్రస్తుతం వేసవికాలం రావడం జరుగుతుందని, గాలి వర్షం వచ్చినప్పుడు విద్యుత్ స్తంభాలు పడిపోయే ప్రమాదం ఉంటుంది. దీంతో ఆ ప్రాంతంలో ఉన్న రైతులు, ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి పర్యవేక్షణ అధికారులపై కాంట్రాక్టర్ లైసెన్ రద్దుచేసి నిబంధనల ప్రకారం విద్యుత్ స్తంభాల వేయాలని పలువురు కోరుతున్నారు.

మైనారిటీల అభ్యున్నతికి తగు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : మైనారిటీల అభ్యున్నతికి తగు చర్యలు తీసుకోవాలని ఆల్‌మేవా, నంద్యాల ముస్లిం జేఏసీ నాయకులు సయ్యద్ ఇమ్రాన్ పాషా, ఎస్ఎండి అబులైస్, మౌలానా అబ్దుల్లా రషాదిలు సంయుక్తంగా న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూఖ్, డిస్టిక్ మైనారిటీ వెల్ఫేర్ అధికారి సబిహా పర్వీన్‌లకు వినతిపత్రం అందజేశారు. ముస్లిం మైనార్టీల పిల్లలు బీదరికం కారణంగా ప్రాథమిక స్థాయిలోనే పాఠశాలల నుండి డ్రాప్ ఔట్ అవుతున్నారని, దీనివల్ల మైనారిటీలు విద్యకు దూరమై అన్ని రంగాలలో వెనుకబాటుతనానికి గురవుతున్నారని, మైనారిటీ బాల బాలికలకు ఏపీ రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలలు విడివిడిగా ప్రారంభించాలని కోరారు.

అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - డోన్ రూరల్: అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని డోన్ ప్రాజెక్టు అంగన్వాడీ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.లేఖమ్మ కోరారు. ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి అంగన్వాడీ డిమాండ్ల గురించి, అంగన్వాడి సమస్యలను అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడాలని స్థానిక ఎమ్మెల్యే కోట్లను కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లా ట్రెజరర్ ఎస్తేరమ్మ డోన్ మండల కార్యదర్శి స్వర్ణలత మరియు సెక్టార్ లీడర్స్ సరళ, నాగమ్మ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: మండలం తరిగోపుల గ్రామ ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నల్లబోతుల బాలస్వామి అనారోగ్యంతో డిసెంబర్ నెలలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య కూతురు, కుమారుడు ఉన్నారు. ఫీల్ అసిస్టెంట్ బాలస్వామి మృతి చెందిన విషయాన్ని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య దృష్టికి రావడంతో సంబంధిత అధికారులతో వారి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూడాలని అధికారులకు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మృతున్ని కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తజయసూర్య శనివారం మృతుని భార్య నల్లబోతుల జయలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మందడి నారాయణరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, కోట్ల ఆది నారాయణ రెడ్డి, శ్రీరాములు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకే క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు

విశాలాంధ్ర - చాగలమర్రి: పాఠశాలల్లో విద్యాబోధన వ్యవస్థను బలోపేతం చేసేందుకే ప్రభుత్వం క్లస్టర్ కాంప్లెక్స్ వ్యవస్థను రూపొందించడం జరిగిందని మండల విద్యాశాఖాధికారి-2 న్యాంతుల్లా అన్నారు. మండలంలోని పెద్దబోదనం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలల్లో చదువులో వెనుకబడిన పిల్లలను గుర్తించి వారిలో విద్యా సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిని సారించాలని ఎంఈఓ న్యామతుల్లా సూచించారు. పాఠశాలలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. బడి ఈడు పిల్లలు ప్రభుత్వ బడులలో చక్కగా చదువుకొని అభివృద్ధి సాధించేందుకు దోహదం చేయాలని అన్నారు. క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో హాజరైన ఉపాధ్యాయులకు పలు అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో క్లస్టర్ కాంప్లెక్స్ చైర్మన్ కాత్యాయని, సిఆర్పీ వెంకటనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఆశా, పెద్ద భోధనం, చింతలచెరువు, జడ్పీ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: విజయవాడలో ఫిబ్రవరి 20న విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నా శివయ్య కోరారు. శనివారం నంద్యాల పర్యవేక్షక అధికారి సుధాకర్‌తో కలిసి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ మహాసభలో కనీస వేతనం అమలు, ఉద్యోగ భద్రత తదితర అంశాలు చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.కళ్యాణ్ చక్రవర్తి, ఏఐటీయూసీ నంద్యాల పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మీటర్స్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజు, నంద్యాల జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు, నరసింహారెడ్డి, నంద్యాల జిల్లా కార్యదర్శి ఖాజా హుస్సేన్, కోవెలకుంట్ల అధ్యక్షులు రాఘవేంద్ర, ఆళ్లగడ్డ సబ్ డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించిన డీఈవో

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల పరిధిలోని పలు జిల్లా పరిషత్ హైస్కూల్లను డిఇఓ, డిప్యూటి డిఇఓ సందర్శించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం శిరివెళ్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరారెడ్డి పల్లెను డిఈఓ. పి.జనార్దన్ రెడ్డి డిప్యూటీ డీఈఓడి టి.శంకర్ ప్రసాద్ సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రీ ఫైనల్ పరీక్షను పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరారెడ్డి పల్లె యందు పదో తరగతి విద్యార్థులు 18 మంది, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు 39 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. పదో తరగతి పిల్లలతో జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదివి అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు.

ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - రుద్రవరం: 0 ,6 వయస్సు కలిగిన చిన్నారులకు నూతన ఆధార్ కార్డుల కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ క్యాంపు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జీ ఎమ్పీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో 0 నుంచి 6 వయస్సు కలిగి ఉన్న చిన్నారులకు నూతన ఆధార్ కార్డులను పొందేందుకు ప్రత్యేక ఆధార్ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 18, 19, 20, 21 తేదీలలో కోటకొండ, శ్రీరంగాపురం, చిత్రేనిపల్లి ,ఆలమూరు గ్రామ సచివాలయాలలో ఆధార్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆకస్మికంగా సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని రెండో సచివాలయాన్ని జిల్లా బిసి సంక్షేమ అధికారి, మండల ప్రత్యేక అధికారి ముస్తాక్ అహమ్మద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను,రిజిస్టర్లను పరిశీలించారు. ఆయన సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా, అని ఆరా తీశారు. ఏఏ సమస్యలు ఎక్కువగా సచివాలయానికి వస్తున్నాయో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సచివాలయంలో అందాల్సిన సేవలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశగా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్, ఈఓపిఆర్డి తాహీర్‌హుసేన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటీ డిఈఓగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓకు సన్మానం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : పట్టణ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారి వెంకట్రామిరెడ్డి డోన్ డిప్యూటీ డిఈఓగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్ అనంతరం ఆయనకు అభినందనలు తెలుపుతూ పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టు వెంకటసుబ్బయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పునఃప్రారంభ మహోత్సవాలు

విశాలాంధ్ర - డోన్ రూరల్: స్థానిక పాతపేటలోని శ్రీరాముల దేవాలయంలో రామలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రారంభ మహోత్సవాలు శనివారం నుండి ప్రారంభమయ్యాయని కీర్తిశేషులు బచ్చు రామయ్య ,బచ్చు వెంకట్రామయ్య వారసులు తెలిపారు. శనివారం గణపతి పూజతో ప్రారంభమవుతుందని ఆదివారం సాయంత్రం 108 కలశములతో విగ్రహాలకు అభిశేకం, కలశరాధన, 17వ తేది సోమవారం విగ్రహ ప్రతిష్ఠ, శ్రీ రామలింగేశ్వర కళ్యాణం జరుగుతుందని, భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

చౌడేశ్వరి ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు నంద్యాల పట్టణానికి చెందిన డాక్టర్ విద్యారెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు లక్ష రూపాయల చందాను, ఒక కేజీ విలువ గల వెండి బకెట్‌ను ఆలయ కార్యనిర్వాహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ, మాజీ చైర్మన్ పివి కుమార్ రెడ్డికి అందచేశారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి కుంకుమార్చన తీర్థప్రసాదాలు అందజేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 16, ఫిబ్రవరి 2025

కాంప్లెక్స్ సమావేశాలకు వెళ్ళకుండా అడ్డు

విశాలాంధ్ర - హెరాళగుంద: మండలంలోని ఇంగలదహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కాంప్లెక్స్‌గా యథావిధిగా కొనసాగించాలని ఇంగలదహాల్, ఎం.డి.హళ్లి, పెద్ద గోనెహాల్, వందవాగిలి, గజ్జెహళ్లి పాఠశాల విద్యాకమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్‌లు గ్రామ పెద్దలు యూత్ సభ్యులు కోరుతూ శనివారం జరిగే కాంప్లెక్స్ సమావేశానికి వెళ్ళకుండా ఉండాలని, ఇంగలదహాల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వినతిపత్రాలు అందజేసి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులను సమావేశాలకు వెళ్ళకుండా అడ్డుకోవడంతో ఎలాగైనా సమావేశానికి హాజరు కావాలని కోరడంతో పోలీసుల సహకారంతో వెళ్లడం జరిగింది. కానీ ఎస్ఐ బలనరసింహులు ఎంఈఓ, డిఈఓలతో సమస్యల గురించి చర్చించారు. పాఠశాల చాలా పురాతన మైనదని, 7.65 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, గదులు అన్ని విధాలుగా అనుకూలంగా ఉన్నారు. డిఈఓ సానుకూలంగా స్పందించి, పాఠశాలను ఒకసారి ఓ టీంగా ఏర్పడి పాఠశాలను పరిశీలిస్తామని, ఆ తరువాతనే ఏ నిర్ణయమైనా తీసుకుంటామని సమాధానమిచ్చారు. కాంప్లెక్స్‌ను యథావిధిగా కోనసాగించక పోతే అన్ని గ్రామస్తులను కలుపుకుని ప్రభుత్వ కార్యాలయాల ముట్టడిస్తాం హెచ్చరించారు. కార్యక్రమంలో అన్ని గ్రామల సర్పంచ్‌లు వెంకటరామిరెడ్డి, శేషప్ప, ప్రమీదవతమ్మ ఎంపీటీసీ మల్లికార్జున పాఠశాల విద్యాకమిటీ చైర్మన్‌లు ఉరుకుందు, దస్తగిరి, మహేష్, కొండయ్య, సునీత, విరేష్ గ్రామ పెద్దలు శ్రీకాంత్ రెడ్డి ఉళ్లేష్, హనుమంతు, మల్లేష్, ఈరన్న, యూత్ అసోసియేషన్ సభ్యులు శేఖర్, బోడి, రఫీ, మహనంది, హనుమంతు, రాజులు పాల్గొన్నారు.

ఆలూరు ఇంచార్జీ ఎవరూ..

ఇంచార్జ్ బరిలో నేతలు ఎవరెవరు..
అదిష్టానం ఎవరికి అనుకూలంగా ఉంది..
శతవిధాల ప్రయత్నిస్తున్న వీరభద్రగౌడ్, వైకుంఠం జ్యోతి

విశాలాంధ్ర బ్యూరో- కర్నూలు : ఆలూరు నియోజకవర్గం ఇన్‌చార్జి ఎవరికి దక్కుతుంది అన్నదానిపై నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశమైంది. ఇన్‌చార్జి బరిలో మాత్రం ఇటీవల ఎన్నికలలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిపాలైన వీరభద్రగౌడ్, వైకుంఠం జ్యోతి ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఎన్నికల ముందు వరకు ఇన్‌చార్జిగా ఉండి ఎన్నికల ముందు జిల్లాలో ఒక కుటుంబానికి ఒక్కసీటు మాత్రమే అన్న అదిష్టానం నిర్ణయం వలన బరిలో నుండి తప్పుకున్న మాజీ ఎమ్మెల్యే, కోట్ల సుజాతమ్మ డోన్ నియోజకవర్గంలో బిజీగా ఉన్నారు. మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ మాత్రం రాజకీయాలకు కొంత దూరంగా ఉంటూ కుమారున్ని తన వారసునిగా దింపా లని నిర్ణయించుకున్నారు. ఆలూరు నియోజకవర్గం ఇన్‌చార్జి తనకే వస్తుందని వీరభద్రగౌడ్ ధీమాతో ఉన్నా తన వంతు ప్రయత్నాలు చేస్తూ తరచూ అదిష్టానం ఆశిస్సుల కోసం ప్రయత్నం చేసుకుంటున్నారు. వైకుంఠం జ్యోతి దంపతులు నియోజకవర్గంలో సభ్యత్వం విషయంలో ప్రత్యేక శ్రద్ధపెట్టి అధిక మొత్తంలో సభ్యత్వం చేయించి అదిష్టానం దృష్టిలో పడ్డారు. నియోజకవర్గంలో ఎన్నికల ముందు అందరిని సమన్వయం చేసుకొని పోవడంతో వీరభద్రగౌడ్ విఫలం కావడం వలననే ఓటమి పాలైనాడని, ఆలూరులో టీడీపీకి బలమైన క్యాడర్ ఉందని కొంత మంది నేతలు అదిష్టానం దృష్టికి తీసుకుపోయినట్లు తెలుస్తుంది. నియోజకవర్గంలో ఇన్‌చార్జి కోసం నేతలు ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తుండంతో వర్గాలుగా విడిపోయారు. టీడీపీ వర్గ రాజకీయాలు నడుస్తున్నాయి. అదిష్టానం మాత్రం కోట్ల సుజాతమ్మ వైపు మొగ్గుచూపుతుందని ప్రచారం జరుగుతుంది. ఎన్నికల ముందు పార్టీలో చేరిన ఆపార్టీ సీనియర్ నాయకుడు దివంగత నేత కప్పట్రాళ్ళ వెంకటప్పనాయుడు కుమార్తె బొజ్జమ్మకు వాల్మీకి కార్పొరేషన్ చైర్మెన్‌గా ప్రభుత్వం ప్రకటించింది. ఆలూరు ఇన్‌చార్జి కోసం తమ వర్గానికే ఇవ్వాలని లేదు తమ వర్గానికే ఇవ్వాలని ఇప్పటికే ఆలూరు పంచా యతీ కర్నూలు జిల్లా కార్యాలయంకు చేరింది. జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డికి ఇరువర్గాలు కలసి మాట్లాడి అధి ష్టానం నిర్ణయం మేరకు నడుచు కోవాలని తెలియ చేసినట్లు తెలు స్తుంది. అయితే 2029 ఎన్నికల నాటి డీలిమిటేషన్ జరిగే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది. దీంతో ఆలూరు నియోజకవర్గంలోని కొన్ని మండలాలు విడిపోయే అవకా శాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుం డటంతో ఎన్నికల నాటికి నియోజకవర్గం ముఖచిత్రం మారిపోయో అవకాశం ఉండటం వలన 2029 ఎన్నికలలో ఎవరు బరిలో ఉంటారు అనేది ఇప్పుడు తేల్చలేని పరిస్థితి. దీంతో అధికారంలో కూటమి ప్రభుత్వం ఉండటం వలన ఇన్‌చార్జి బాధ్యతల కోసం ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. అదిష్టానం నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాలి.

శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలి : రామచంద్రయ్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి శాశ్విత కరువు నివారణచర్యలు చేపట్టాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు పీ రామ చంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం సీఆర్ భవన్ నందు ఏపీ రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి వి.రామ చంద్రయ్య, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం , రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రామచంద్రయ్య మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల కోసం నిధులు కేటాయించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. గతలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. బడ్జెట్లో కూడా పెండింగ్ ప్రాజెక్టుల కోసం నిధుల కేటాయింపులు లేవన్నారు. జిల్లాలో ఆర్డీఎస్, గుండ్రేవుల ప్రాజెక్టులు పూర్తికాకపోతే తుంగభద్రా నది నుండి మనకు రావలసిన నికరజలాలు కోల్పోతామన ఆలస్యం చేస్తే తెలంగాణ రాష్ట్రం వల్ల ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. అదే విధంగా ఎల్ఎల్సి కాల్వ ద్వారా తుంగభద్ర దిగువ కాలం నుండి మన రాష్ట్రానికి రావలసిన కోట 650 క్యూసెక్కులు నీళ్లు మనకు రావడం లేదన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఎగువన కౌతాళం, కోసిగి, మంత్రాలయం, హెరాళగుంద మండలాల సరిహద్దులలో బ్యాలెన్స్ రిజర్వాయర్లు నిర్మిస్తామని దానివల్ల రాయచూరు, బళ్ళారి ఇటు కర్నూలు జిల్లాలకు త్రాగునీరు సాగునీరు ఇస్తామని చెప్పి రిజర్వాయర్లు చేపట్టుటకు సన్నాహాలు చేస్తుందన్నారు. కర్ణాటక ప్రభుత్వం జలచర్యం వల్ల కర్నూలుజిల్లా వాసులు తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. జిల్లా లోని ప్రజలు ప్రజా ప్రతినిధులు రైతులు మేల్కొనాలన్నారు. ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి జన్నాథం మాట్లాడుతూ జిల్లాలోని వేదవతి, ఆర్డీఎస్, గుండ్రేవుల పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి హంద్రీనివా ఎడమ కాలువ పంట కాలువలు నిర్మాణాల చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. పంపన్న గౌడ్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని వెంటనే రైతుల ఖాతాలో నిధులు జమ చేయాలన్నారు. ఫిబ్రవరి22, 23 తేదీలలో కడపలో జరుగు రాయలసీమ జిల్లాల ప్రాజెక్టుల సదస్సుకు అందరు హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య ,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి రాజా సాహెబ్, పత్తికొండ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు ఉమాపతి సురేంద్ర ,కారన్న, బసాపురం గోపాల్, శాంతన్న, చదువుల కాశి, వీరన్న, కర్నూలు సురేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి : సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగరంలోని బంగారుపేటలో స్థలం లేని ప్రతి పేదవాడికి రెండు సెంట్ల స్థలం మంజూరు చేయాలనీ సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్, నగర కార్యవర్గ సభ్యులు బీసన్నలు డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ ఆధ్వర్యంలో 30వ సచివాలయంలో బంగారు పేట మాజీ కార్పొరేటర్ గిడ్డమ్మ అధ్యక్షతన అర్జీలు అందచేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా టీడీపీ పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తానని హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీ సాధన కోసం పార్టీ శ్రేణులంతా ప్రజల్లో మమేకమవ్వాలని వారు సూచించారు. ఎవరైతే ఇళ్ల స్థలాల సమస్యల్ని ఎదుర్కొంటున్నారో వారిని గుర్తించి అర్జీలు సేకరించి అధికారులకు సమర్పించాలన్నారు. ప్రభుత్వం ఇంటిస్థలంతోపాటు నిర్మాణానికి అవసరమైన ఇసుక, ఇనుము, సిమెంట్ ఉచితంగా ఇచ్చి 5లక్షలు నిధులు మంజూరు చేయాలని కోరారు. లావణ్య, జ్యోతి, రాణి, లక్ష్మీదేవి, రామేశ్వరి పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర -ఆలూరు : జిల్లా వ్యాప్తంగా ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి, గత నెలలో హత్యకురై చనిపోయిన ఫీల్డ్ అసిస్టెంట్ బండారి ఈరన్న కుటుంబానికి జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ ద్వారా రూ.50 వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. గౌరవా ధ్యక్షులు అంజి బాబు మాట్లాడుతూ ఆ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, రూ.30 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేష్ గౌడ్ మాట్లాడుతూ ఈరన్న పిల్లల చదువులు ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నుండి రూ.50 వేలు ఆ కుటుంబానికి జిల్లా గౌరవాధ్యక్షులు ఈరన్న భార్యకి ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వీరేష్, పెద్దయ్య, మల్లప్ప, సురేంద్ర, మునిస్వామి, హనుమంతు, ఆంజినయ్య, ఆనంద్, వివిధ మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నేడే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

విశాలాంధ్ర-ఆదోని రూరల్: మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి పాదయాత్రగా వెళ్లే భక్తులకు నేటి నుంచి ఈనెల 20 వరకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకుడు అల్మూరి మఠం మహర్షి విజయ్ కుమార్ స్వామి తెలిపారు.

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం.. సమాచారం

కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లా కోర్ట్ నందు శనివారం స్వచ్ఛ భారత్ ప్రోగ్రాం నిర్వహించారు. న్యాయమూర్తులు, న్యాయ శాఖ సిబ్బంది జిల్లా కోర్ట్ ఆవరణను శుభ్రం చేశారు. అనంతరం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యనిర్వాహక ఇంజనీర్ కిషోర్ రెడ్డి వారి సహకారంతో జిల్లా కోర్ట్ ఆవరణలో మొక్కలు నాటారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఈరోజు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో ప్రాంగణంలోని ఇంజినీరిగ్ కళాశాలవద్ద ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పరిశుభ్రతా కార్యక్రమాలను చేపట్టారు. క్లస్టర్ విశ్వవిద్యాలయ పరిధిలోని ప్రభుత్వ కళాశాల (పు), సిల్వర్ జూబ్లీ కళాశాల, కేవీఆర్ మహిళా కళాశాలలలో స్వచ్చాంధ్ర 2025 కార్యక్రమాన్ని క్లస్టర్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ.డి వి.ఆర్.సాయి గోపాల్, రిజిస్ట్రార్ ప్రొ.కట్టా వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

హెరాళగుంద: హెరాన్నూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వచ్ఛత ఆంధ్ర ప్రతిజ్ఞ, స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి జగన్నాథం మాట్లాడుతూ ప్రజలు, విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి పాటుపడాలన్నారు.

గూడూరు: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలంగా ఉంచుకోవచ్చని నగర పంచాయతీ కమిషనర్ ఏవి రమేష్ అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం గూడూరు పట్టణంలోని పడకన వీధి 9వ కౌన్సిల్ వార్డులో టిడిపి నేత కోడమూరు షాషావలి, వైద్యులు, కార్మికులతో కలిసి కమిషనర్ రమేష్ తహాశీల్దార్ కార్యాలయం ఆవరణంలో పరిసరాలను శుభ్రం చేశారు.

సి.బెళగల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తోనే అందరి ఆరోగ్యాలు బాగుంటాయని మండల స్పెషల్ ఆఫీసర్ శ్యామలమ్మ అన్నారు బుధవారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా మండలంలో 144 సోక్ పి ట్స్ మంజూరు కావడం జరిగింది. అందులో భాగంగానే మండల పరిధిలోని యనగండ్ల గ్రామంలో షోక్ పిట్సులను మండల అభివృద్ధి అధికారి రాణెమ్మ మండల స్పెషల్ ఆఫీసర్ శ్యామలమ్మ, ఈఓఆర్‌డి ఈశ్వరయ్య స్వామితో కలిసి ప్రారంభించారు.

ఆస్పరి: స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా ముందుకు సాగాలని డిఎల్‌పిఓ వీరభద్రప్ప, ఎంపీడీవో గీతావాణిలు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం మేజర్ గ్రామపంచాయతీలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని సర్పంచ్ మూలింటి రాధమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.

పత్తికొండ: స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ జిల్లాకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆర్డీవో భరత్ నాయక్, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛత హీ దివస్ కార్యక్రమాన్ని మేజర్ గ్రామపంచాయతీ ఇన్చార్జి ఈవో నరసింహులు ఆధ్వర్యంలో కర్నూల్ రోడ్డులో స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కర్నూలు సీటీ : బాధ్యతాయుతమైన ప్రతి పౌరుడు పరిసరాల పరిశుభ్రతను తన బాధ్యతగా భావించాలని పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితా రెడ్డి అన్నారు. శనివారం నగర పాలక సంస్థ అధ్వర్యంలో 20వ వార్డు మాధవి నగర్‌లోని నారాయణ ఈ-టెక్నో స్కూల్, 41వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్ర పరిశుభ్రత కోసం కూటమి ప్రభుతం ప్రతి నెలలో ఓ రోజును ప్రత్యేకంగా కేటాయిస్తుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ఎం.పి ప్రారంభించారు.

భాగస్వామ్యంతో శుభ్రమైన జిల్లాగా తయారు చేద్దాం : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -గోనెగండ్ల : అందరి భాగస్వామ్యంతో జిల్లాను శుభ్రమైన జిల్లాగా తయారు చేసుకుందామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా తొలుత మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఎంపిడిఓ కార్యాలయం వరకు నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీ పేట ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో అధికారులతో కలిసి చెత్తను ఊడ్చి కలెక్టర్ శుభ్రం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి నెల ఒక్కొక్క టీంతో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేయడం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చెత్తను బయట పడేయకుండా ప్రతి ఇంట్లో తడి, పొడి చెత్తలను వేరు చేసి సంబంధిత డస్టిన్ లలో వేసి పారిశుధ్య కార్మికులు ఇంటింటికి వచ్చినపుడు అందజేయాలని కలెక్టర్ ప్రజలను కోరారు. తడి, పొడి చెత్తలను వేరు చేస్తేనే ప్రాసెసింగ్ చేయొచ్చన్నారు. సేకరించిన చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో కంపోస్టు, వర్మీ కంపోస్ట్ ఎరువులను తయారు చేసి వాటిని అమ్మి సంపద సృష్టిస్తారన్నారు. అనంతరం క్లాప్ మిత్రా లను కలెక్టర్ శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జడ్పీ సీఈఓ నాసరారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డిపిఓ భాస్కర్, సర్పంచ్ పూజారి హైమవతి, ఎంపీడీవో మణి మంజరి, తహాశీల్దార్ కుమార్ స్వామి, సీఐ గంగాధర్, ఏపీఓ అహ్మద్, ఏపిఎం హేమలత, ఏఓ హేమలత, పలు శాఖల అధికారులు, పొదుపు లక్ష్మి గ్రూప్ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

పొరపాట్ల లేకుండా రీసర్వేను నిర్వహించాలి

విశాలాంధ్ర -గోనెగండ్ల : పొరపాట్లకు తావు లేకుండా నియమ నిబంధనల ప్రకారంరీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సర్వే అధికారులను ఆదేశించారు. శనివారం రీసర్వే పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికయి, రీ సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ రీసర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో రీ సర్వే నిర్వహించేటప్పుడు ముందుగా రైతులకు నోటీసులు ఇచ్చి, తగిన సమయం ఇవ్వాలని, తదుపరి వారి సమక్షంలోనే భూములను సర్వే చేయాలని కలెక్టర్ సర్వే అధికారులను ఆదేశించారు. రీసర్వేకు సంబంధించిన రికార్డ్స్, సర్వే మ్యాప్ లను, సర్వే నిర్వహిస్తున్న భూములను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సర్వే ఏడి ముని కన్నన్, తహసిల్దార్ కుమారస్వామి, ఆర్ఐ జనార్దన్ రావు, సర్వేయర్లు, గ్రామ విఆర్ఓలు, గ్రామ సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

వలసలు వెళ్లొద్దు.. ఉపాధి పనులు కల్పిస్తాం

విశాలాంధ్ర - పెద్దకడబూరు: కూలీలు వలసలు వెళ్లొద్దని ఉపాధి పనులు కల్పిస్తామని ఏపీఓ చంద్రశేఖర్ అన్నారు. శనివారం పెద్దకడబూరులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపిఓ చంద్రశేఖర్ పరిశీలించి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కోసం పట్టణాలకు వలసలు వెళ్లకుండా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన కొలతలతో పనులు చేస్తే రోజుకు రూ.351 వేతనం లభిస్తుందన్నారు. వేతనాలు పెండింగ్లో పెట్టకుండా సకాలంలో వేతనాలు అందజేస్తామని ఆయన కూలీలకు హామీ ఇచ్చారు.

మార్చి 15వ తేదీ వరకు గడువు పొడిగింపు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: కర్నూల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బీఎస్ రవికాంత్ ప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల ప్రాక్టీసింగ్ సర్టిఫికెట్ మార్చి 15వ తేదీ వరకు పొడిగించినట్లు వారు తెలిపారు. ప్రతి న్యాయవాది సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఆర్ఐగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర -వెల్దుర్తి: మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్గా నియమితురాలైన మంజుల శనివారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా పనిచేసే ఈమె పదోన్నతిపై ఇక్కడి వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్చార్జ్ ఆర్ఎస్ఐగా మల్లెపల్లె వీఆర్డీ ప్రసాద్ కొనసాగేవారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మంజుల మాట్లాడుతూ తన శాఖ పరిధిలో అందరి సహకారంతో విధులు నిర్వహిస్తానన్నారు.

ఇటుక బట్టీల కాలుష్యాన్ని నివారించాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: మండల పరిధిలోని ఉన్న ఇటుక బట్టీల నుండి వచ్చే కాలుష్యాన్ని నియంత్రించి, ఇటుకల బట్టిలో మరయంత్రాల మాదిరిగా పని చేయించుకుంటున్న కార్మి కులకు సరైన సదుపాయాలు కల్పించాలని ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు నరసింహారెడ్డి, విజేంద్ర డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసి పట్టణ ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రధాన హైవేలో ఉన్న ఇటుక బట్టీల నుండి వచ్చే కాలుష్యం వల్ల ప్రజలకు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఇటుకు బట్టీల కాలుష్యం పొగ వల్ల అటువైపు ప్రయాణించే ప్రయాణికులకు యాక్సిడెంట్ ప్రమాదాలు జరుగుతున్నాయాని వార్తలు. ప్రధాన హైవేలో యాక్సిడెంట్లకు ఈ ఇటుక బట్టీల నుండి వచ్చే కాలుష్యం కారణమని, అంతేకాకుండా ఇటుకుల బట్టీలకు సరైన అనుమతులు లేకుండా అనేక బట్టీలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయని వీటి నుండి వచ్చే కాలుష్యం నుంచి ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారని తక్షణమే వీటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎఐటియుసి పట్టణ సహాయ కార్యదర్శి సుంకన్న, ఏఐటీయూసీ నాయకులు భీమేష్, మల్లికార్జున్ గౌడ్, ఖాజా, భాష, నరసింహులు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా, కృష్ణ మాట్లాడుతూ కంబదహాల్ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. గ్రామంలో ఉన్న బోర్లలలో ఒక బోరు పూర్తిగా ఎండిపోయి నీరు రాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వేసవి ఆరంభంలోనే నీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. గ్రామంలో ప్రైవేట్ జనరల్ వాటర్ ప్లాంట్ ద్వారా ప్రజలు నీటిని కొనుగోలు చేసి తాగుతున్నారన్నారు. అధికారులు స్పందించి, తక్షణమే కొత్త బోరు వేయించి, నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

కృష్ణమూర్తి ఎంపిక పట్ల హర్షం

విశాలాంధ్ర - ఆస్పరి: ఏఐటీయూసీ ఆలూరు నియోజకవర్గం అధ్యక్షులుగా ఆస్పరికి చెందిన కృష్ణమూర్తి ఎంపిక పట్ల ఏఐటీయూసీ, హమాలీ సంఘం నాయకులు హనుమంతు, చంద్రశేఖర్ గోవిందు, ఉసేని, గోపాల్, వీరేష్ లు హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటియుసి, హమాలి సంఘం నాయకులు ఏఐటీయూసీ నియోజకవర్గ నూతన అధ్యక్షులు కృష్ణమూర్తిని పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడిగా పని చేస్తూ విద్యారంగ సంస్థలపై నిరంతరం పోరాటాలు కొనసాగించారని, ఆస్పరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపీ మోడల్ స్కూల్, కస్తూరిబాయ్ పాఠశాలలు మండలానికి రావడానికి అనేక దీక్షలు, ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నిక పట్ల మండలంలోని కార్మిక కర్షకులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, పంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు సంతోషం వ్యక్తపరుస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఏఐటియుసి హమాలి సంఘం నాయకుల పాండు, మారెన్న, హరి, ఈరన్న, శ్రీను పాల్గొన్నారు.

కసాయి తల్లిదండ్రుల దాష్టీకం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని స్థానిక సోగనూరు రోడ్డు శాంతి నగర్‌లో అప్పుడే పుట్టిన ఆడ బిడ్డను రెండు రోజుల క్రితం డ్రైనేజీ కాలువలో పడవేసిన సంఘటన గురువారం జరిగిన విషయం అందరికీ విదితమే. పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆశ్రమం ఆధ్వర్యంలో మల్లెల గ్రూప్ అధినేత డాక్టర్ ఆల్ ఫ్రైడ్ రాజ్, యు.రాములు పసిబిడ్డకు అంత్యక్రియలు నిర్వహిం చారు. పోలీసులు ఇన్వెస్టిగేషన్ కోసం చిన్న బిడ్డ డెడ్ బాడీని మార్చురీ ఐస్ బాక్సులో ఉంచడం జరిగింది. శనివారం సాయంకాలం మల్లెల గ్రూపు అధినేత డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ యు.రాము వ్యవస్థాపకులు సింగనేడు ప్రతిభ భారతి, నరసన్న, టీడీపీటౌన్ బ్యాంక్ డైరెక్టర్ కదిరి కోట షాలేమ్ చిన్న బిడ్డను గుంతలో పెట్టి చివరిగా మట్టి వేసి నివాళు లర్పించారు. వారు మాట్లాడుతూ ఒక్కరోజు పడక సుఖం కోసం ఇలాంటి చిన్న బిడ్డలు ప్రాణాలు తీయడం క్షమించరాని. ఆశ్రమ అధ్యక్షురాలు ప్రతిభ భారతి చిన్న బిడ్డ మరణం చూసి కన్నీటి పర్యంతమయ్యారు. ఆల్ఫ్రెడ్ రాజు చెలకతో మట్టి వేసి భూస్థాపిత కార్యక్రమం పూర్తి చేశారు. పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆశ్రమం ఎమ్మిగనూరు టౌన్ అధ్యక్షులు అబ్రహం, జిల్లా ఉపాధ్యక్షులు యువరాజు, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇంచార్జి ఎం.సి.గిడ్డయ్య, పెద్దయ్య, రామాంజనేయులు, సాతర్ల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ఆస్పరి : మండలంలోని తంగరడోన గ్రామంలో ముల్లా నన్నే సాహెబ్ (39) అను మానాస్పద స్థితిలో శనివారం మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ముల్లా నన్నేసాహెబ్, చాంద్ భాష ఇంటి మెట్ల దగ్గర అనుమానాస్పదంగా మృతి చెంది ఉండటంతో పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా శుక్రవారం రాత్రి ముల్లా నన్నేసాహెబ్, చాంద్ బాష, మునస్వామిలు శుక్రవారం రాత్రి మద్యం పార్టీ చేసుకున్నారు. అదే సందర్భంలో ముల్లా నన్నే సాహెబ్, చాంద్ బాషల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. శనివారం ఉదయం చాంద్ బాష మెట్ల దగ్గర నన్నేసాహెబ్ శవమై కనిపించాడు. గత కొంతకాలంగా చాంద్ బాషకు మాకు పీర్ల చావిడి దేవుడి విషయంలో గొడవలు జరుగుతున్నట్లు మృతుని భార్య ముల్లా జానూబి పేర్కొంటున్నారు.

మెడికల్ కళాశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కర్నూలు మెడికల్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎ.రమ్య తేజ (20) శుక్రవారం రాత్రి పాయిజన్ తీసుకొని ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. ఈ సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ విద్యార్థిని ఎంబిబిఎస్ రెండో సంవత్సరం చదువుతున్నదని, ప్రస్తుతం కళాశాలలో పరీక్షల జరుగుచుండగా ఏదో మనస్థాపానికి గురై, పాయిజన్ తీసుకున్నట్లు ఆమె తెలిపారు. శుక్రవారం రాత్రి కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల అత్యవసర చికిత్స విభాగంలో ఆమెకు ప్రథమ చికిత్స చేసి, శనివారం మధ్య రాత్రి హుటాహుటిన జోహారాపురంలోని కిమ్స్ హాస్పిటల్‌కు తరలించామన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 16, ఫిబ్రవరి 2025

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి పదవ తరగతిలో టన్రస శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి మరుగుదొడ్లు, వంట గది, భోజన గది, తరగతి గధులను మరియు ఉపాధ్యాయుల హాజరు రికార్డులను పరిశీలించారు. బాలికలతోనే కలిసి నేలపై కూర్చొని, భోజనం చేశారు. అనంతరం పదవతరగతి బాలికలతో ముచ్చటించి విద్యాబ్యాసంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి పదవ తరగతిలో వంద ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు పాటుపడాలని ఆయన వారికి సూచించారు. విద్యార్థులు ఉన్నత చదువులకు, మంచి స్థాయి ఉద్యోగాలలో స్థిరపడేందుకు పదో తరగతి ఉత్తిర్ణత గ్రేడులు తొలి మెట్టు అని ఆయన అన్నారు. అనంతరం ఇంటర్ నూతన భవనం కు మంజూరు అయిన 82 లక్షలను ప్రకటిస్తూ పునాధుల పని పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంఈ ఓలు ఆదాం భాష, జ్యోతి, ఎస్ఎస్ఏ ఏఈ శివశంకర్ పాల్గొన్నారు.

దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆధ్వర్యంలో జూపాడుబంగ్లా లోని మండల అభివృద్ధి కార్యాలయం నందు శనివారం పబ్లిక్ గ్రీవెన్సెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ పబ్లిక్ గ్రీవెన్స్ లో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు వారికి ఉన్న వివిధ సమస్యల గురించి వినతి పత్రాలను ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు అందజేసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి రైతులకు ఉన్న భూ సమస్యలను, వారికి ఉన్న సమస్యలను గ్రామాలలో నెలకొన్న మౌలిక వసతులను గురించి తాగునీటి సమస్య డ్రైనేజీ రోడ్లు, విద్యుత్తు వైద్యం, మొదలగు వాటి గుర్తించి పరిష్కరించేందుకే ప్రజా సమస్యల పరిష్కార వేదికను రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలంలోని శనివారం రోజున ఏర్పాటు చేసిందని వారు అన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ వారి సమస్యలను అర్జిల ద్వారా ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చి వారి సమస్యలను పరిష్కరించుకో వలసినదిగా ఆయన తెలిపారు. అనంతరం వివిధ గ్రామాల ప్రజల నుంచి వచ్చిన 84 దరఖాస్తులను స్వీకరించారు. వారి సమస్యల గురించి సంబందిత అధికారులతో చర్చించి తప్పక పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపడితామని నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య ప్రజలకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో గోపికృష్ణ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు మందడి నారాయణరెడ్డి, సర్పంచ్ బాలన్న, టిడిపినాయకులు గిరీశ్వర్ రెడ్డి, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, జంగాల పెద్దన్న, రవి కుమార్ యాదవ్, సుధాకర్, రవికాంత్ ,శ్రీనివాసులు, శాలు, సుబ్బన్న, వేణుగోపాల్ రెడ్డి, రాముడు, శేఖర్ గౌడ్, మన్సూర్, స్వామన్న, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర బాబు అన్నారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల, డ్రగ్స్ నివారణ, క్రమశిక్షణలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీజింగ్, డ్రగ్స్ వంటివి వాటికి దూరంగా ఉండాలని, వాటి వల్ల కేసులు నమోదై జీవితాలు నాశనం అవుతాయని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు ఆకర్షణలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని పెట్టుకుని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నిరంజన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రంగన్న, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండగిరి మేజర్ గ్రామ పంచాయతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఈవో పీఆర్డి జనార్ధన్, టీడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసే ఆది కృష్ణమ్మ, బిజెపి సీనియర్ నాయకులు విట్ట రమేష్ పలువురుతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. వేస్ట్ వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడు పురవీధులలో శుభ్రపరుస్తూ అజయ్ వ్యర్థాల నుంచి సంపదను సృష్టించి ప్రజలకు ఉపయోగపడే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బాబురావు, గోపాల్, సాదిక్ వలి, రవి, విజయ్, వీరేష్, దేవేంద్ర పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం లోని కదిరిపురం తాండాలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆళ్ళగడ్డ శ్రీ ప్రణవి హాస్పిటల్ వారు నిర్వహించిన వైద్య శిబిరంలో స్త్రీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ రజిత సుమారు వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. గర్భిణీ స్త్రీలకు తీసుకోవలసిన ఆహారం గురించి, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ సల్లా నరసింహ ప్రసాద్, గ్రామ పెద్దలు రామ్లా నాయక్, వెంకటేష్ నాయక్, బి.నాయక్ తదితరులు పాల్గొన్నారు

ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - గోనెగండ్ల: గ్రామంలోని స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛభారత్ కార్యక్రమానికి, ముఖ్య అతిథులుగా వచ్చిన జిల్లా కలెక్టర్ గోనెగండ్లలో జరుగుతున్న, ప్రతి అధికార కార్యక్రమాలకు, గ్రామంలోని వార్డు మెంబర్లకు, కానీ మండలంలోని ప్రజలచే ఎన్నుకున్న ఎంపీటీసీలకు కానీ పిలువకుండా ఏ కార్యక్రమమైనా రాష్ట్రంలోని కొత్తగా ఏర్పడిన టిడిపి ప్రభుత్వం, తెలుగు దేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను, మాత్రమే,పిలంపించుకొని, కార్యక్రమాలు, జరుపుతున్నారు అని, టి.మురళి నాయుడు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాకు పిర్యాదు చేశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు, టి.మురళి నాయుడు మాట్లాడుతూ, ఇప్పటి నుంచి గోనెగండ్ల, అధికారులు, ప్రోటోకాల్, పాటించాలని కోరారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు నిత్యావసర కిట్ల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం నిర్వహణలో స్థానిక సెయింట్ లూక్స్ అంధుల వసతి గృహంలో, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యుడు మేడా చంద్రశేఖర్ మనవడు దువాన్ష్ రామ్ జన్మదినోత్సవం పురస్కరించుకుని 30 మంది దృష్టిలోపు దివ్యాంగులకు నిత్యావసర కిట్లు, దోమల నివారణకు మస్కిటో కాయిల్స్ పంపిణీ చేసి, విందు ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడుతూ దృష్టి లోప దివ్యాంగులు తమ దృష్టిలోపాన్ని అధిగమించి, ఆత్మవిశ్వాసంతో బ్రెయిలీ లిపి సహకారంతో బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని సూచించారు. సెయింట్ లూక్స్ వసతి గృహంలో చదువుకున్న అనేకమంది దృష్టి లోప దివ్యాంగులు వివిధ ఉద్యోగాలలో స్థిరపడి తిరిగి అంధుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, సీనియర్ లయన్స్ సభ్యులు యూసుఫ్, మేడా చంద్రశేఖర్, బాలుని తల్లిదండ్రులు సురేష్, హిమజ, హాస్టల్ నిర్వాహకులు చంద్రశేఖర్, చర్చిల్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటసాయి శివాశ్రమ పూజ మహోత్సవం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్: పట్టణం లోని స్థానిక తిరుమల నగర్ కాలనీ నందు వెలసిన శ్రీవెంకటసాయి దేవాలయం నందు ఈ నెల 16న ఆశ్రమ పూజ పర్వదిన సందర్భంగా శ్రీ లలితా దేవి సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారికి ఉదయం 10 గంటల నుండి భక్తాదుల స్వహస్తాలతో పంచామృతాభిషేకం, శివార్చన, శివ అష్టోత్తర, బిల్వాష్టకమ్, లింగాష్టకమ్, శివాష్టకమ్, తీర్థప్రసాద వినియోగం జరుగునుంది. మధ్యాహ్నం ఒంటి గంటలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. భక్తాదులు కార్యక్రమాల్లో పాల్గోని, స్వామి అమ్మవారుల కృపకు పాత్రులగుదురని గురుస్వామి భవాని శంకర్ తెలిపారు.

సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతిపై వెళ్లిన వీఆర్వోకు ఘన సన్మానం

విశాలాంధ్ర - తుగ్గలి: మండల పరిధిలోని బొంది మడుగుల గ్రామ వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న వెంకట రాముడుకు సీనియర్ అసిస్టెంట్‌గా పత్తికొండ ఆర్డిఓ కార్యాలయానికి వెళుతున్న సందర్భంగా శనివారము స్థానిక రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, విఆర్ఏలు, వివిధ గ్రామాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ ప్రమోషన్‌పై వెళ్లిన వెంకటరాముడు రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. అనంతరం వెంకట్ రాముడు మాట్లాడుతూ తుగ్గలి మండలంలో వీఆర్ఓగా పని చేసిన సమయంలో ప్రతి ఒక్కరూ అందించిన సహకారం వల్ల తాను విధులు నిర్వహించి, ప్రజలకు తన వంతు సేవ చేసి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకొచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, మండల సర్వేయర్ సుధాకర్, విఆర్వోల సంఘం నాయకులు నాగేంద్ర, కాశి రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సత్తా చాటిన స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల క్రాంతినగర్‌లోని శ్రీశాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు జేసీ బోస్ మెడికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఒలింపియాడ్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటుతూ ఉత్తమ ర్యాంకులను సాధించిన్నట్లు పాఠశాల చైర్మన్ సుధాకర్ తెలిపారు. ఏడో తరగతి విద్యార్థి సంతోష్ రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంక్, 6వ తరగతి విద్యార్థి కార్తిక్ 3వ ర్యాంక్ సాధించారని ఈ విద్యార్థుల అద్భుతమైన ప్రతిభను గమనించి, పాఠశాల చైర్మన్ శ్రీ సుధాకర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. విజయానికి గుర్తుగా మెమెంటోలు, పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ కృషి, పట్టుదల, సైన్స్, మెడికల్ రంగంపై ఆసక్తితో ఈ గొప్ప విజయాన్ని సాధించారని, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థుల అంకితభావం కలిసి ఈ విజయానికి దారితీశాయని భవిష్యత్తులో మరిన్ని విజయం సాధించాలన్నారు.

పెద్ద చింతకుంటలో శనీశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలోని గంగుల ప్రతాపరెడ్డి కాలనీలో నూతన మహాగణపతి పరమేశ్వర ఆంజనేయ సమేత శనైశ్చర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కనుల పండగ జరిగింది. శ్రీ రాఘవేంద్ర పబ్లిక్ స్కూల్ 1983-2013 పూర్వ విద్యార్థులు, శ్రీ రాఘవేంద్ర పబ్లిక్ స్కూల్ విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మీపతి, వరాలమ్మ ఆధ్వర్యంలో చెరువుగట్టున నూతన ఆలయాన్ని నిర్మించారు. గురువారం 13న ప్రారంభమైన ఈ కార్యక్రమం 15న విగ్రహ ప్రతిష్ట శిఖర ప్రతిష్ట మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసింది. పేద పండితులు బ్రహ్మశ్రీ పాణ్యం దక్షిణామూర్తి శిష్య బృందం ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, మాజీ ఎమ్మెల్యే గంగుల నానిలు వేరువేరుగా పాల్గొని, పూజలు నిర్వహించారు. వారికి పూర్ణకుంభంతో నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మర్యాదలతో వారిని సత్కరించారు.

కేఎంసీలో ఘనంగా వైద్య విజ్ఞాన సదస్సు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కర్నూలు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో శుక్రవారం మధ్యాహ్నం 1966 పూర్వ వైద్య విద్యార్థుల సమ్మేళనం ఘనంగా ప్రారంభమైనది. కర్నూల్ మెడికల్ కాలేజీ అంటే ఎంతో ప్రత్యేకమైన అభిమానం అని, ఎందుకంటే తన రాజకీయ జీవితానికి పునాదిరాళ్లు ఇక్కడే పడ్డాయి అని మాజీ పార్లమెంటేరియన్, మాజీ మంత్రి ఎంవి మైసూరారెడ్డి అన్నారు. శనివారం కర్నూలు మెడికల్ కాలేజీలోని న్యూ లెక్చరర్ గ్యాలరీలో కర్నూల్ మెడికల్ కాలేజీ అల్యూమిని అసోసియేషన్ ఆర్గనైజింగ్ చైర్మన్ కుమారస్వామి రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన వైద్య విజ్ఞాన సదస్సు, పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ 1966లో ఈ మెడికల్ కాలేజీలో వైద్య విద్యను అభ్యసించానని అప్పట్లో విద్యార్థి దశలో ఈ కాలేజీలోనే నాయకత్వ లక్షణాలను నేర్చుకోవడం జరిగిందని హౌస్ సర్జన్ విభాగంలో జనరల్ సెక్రటరీగా పని చేయడం జరిగిందన్నారు. పేద ప్రజల ఎడల ఎలా ప్రవర్తించాలి, వారి కష్టాలు ఏంటి అన్నది ఈ మెడికల్ కాలేజీ విద్యార్థి దశలోనే నేర్చుకోవడం జరిగిందన్నారు. రాజకీయ రంగంలో రాణించడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర రిటైర్డ్ డిజిపి డాక్టర్ డిటి నాయక్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా చారిత్రకంగా పౌరాణికంగా, సంస్కృతి పరంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని కర్నూలు మెడికల్ కాలేజీలో చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో రాణించడం ఇటీవల డాక్టర్ నాగేశ్వర రావ్‌కు పద్మ విభూషణ్ అవార్డు రావడం రాజకీయ రంగంలో, ప్రభుత్వ రంగంలో ఉన్నత స్థాయిలో పదవులు అలరించడం జరిగిందని ఇక్కడి ప్రజలు, ఎంతో సౌమ్యులని ఏ విషయం అయినా ఓపెన్‌గా మాట్లాడుతారని అన్నారు. అమెరికాలో స్థిరపడిన డాక్టర్ పి గురురాజా మాట్లాడుతూ కర్నూలు మెడికల్ కాలేజీలో వైద్య విద్యతోపాటు వ్యక్తిత్వ విషయంలో ఎంతో నేర్చుకున్నానని, మానవత్వం అంటే ఏంటో ఇక్కడ పేద ప్రజలకు సేవలందించడం ద్వారా అర్థమైందని అన్నారు. కేఎంసి వైద్య విద్యలో స్నేహితుల ద్వారా ఎంతో నేర్చుకోవడం జరిగిందని అందువల్లనే కర్నూలు మెడికల్ కాలేజ్‌ని ఎప్పటికీ మరువలేమని అమెరికాలో సైతం ప్రజలకు సేవలు అందిస్తున్నామంటే ఇక్కడ నేర్చుకున్న మానవత్వ విలువలేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ రిజిస్టర్ డాక్టర్ ఐ.రమేష్, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ విక్రమసింహారెడ్డి, డాక్టర్ నరసింహులు, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ బాల మద్దయ్య, డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ గోవిందరెడ్డి, అమెరికాలో స్థిరపడిన డా.సదా శివరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శాంతి కల వివిధ ప్రదేశాల నుంచి దాదాపు 800 మంది పైగా పూర్వ విద్యార్థులు ఈ సదస్సుకు హాజరు కావడం జరిగిందన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - వెల్దుర్తి : పరిశుభ్రత తోనే మహా ఆరోగ్యమని మాజీ ఎంపీపీ ఎల్ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ అన్నారు. వెల్దుర్తిలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ గ్రామం స్వచ్ఛ వార్డులు అనే కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం మండల మండల అధ్యక్షుడు బలరాం గౌడ్ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనాథ్, తెలుగు యూత్ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ పంచాయతీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమంలో గ్రామంలో ఉన్న చెత్త పొడి చెత్త, తడి చెత్త గ్రామపంచాయతీ వారు తెచ్చి వర్మి కంపోస్టు షెడ్లలో వేసి దానిని ఎరువులుగా తయారుచేసి రైతులకు అందించాలని ప్రభుత్వం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంపై శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. వర్మి కాంపోస్టులో ఎరువులను తయారుచేసి రైతులకు అందించాలని ప్రభుత్వ లక్ష్యం అని వారు అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించినారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో సీఐ మధు సూదన్ రావు, ఎస్సై అశోక్ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ, డిప్యూటీ తహశీల్దార్ గురు స్వామి రెడ్డి, హేమంత్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఏవో ఏవో అనిత, సిబ్బంది అరుణ, గోవర్ధనగిరి లో ఎంపీడీవో సుహాసిని అమ్మ, ఈఓఆర్‌డి రవి కిషోర్, పంచాయతీ సెక్రెటరీ గురుస్వామి, నరేష్‌లు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: మున్సిపాలిటీ పరిధిలోని టిడ్కో గృహ సముదాయంలో శనివారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొని టిడ్కో గృహాల్లో నివసిస్తున్న వారందరికీ తడి చెత్త, పొడి చెత్త బయటవడేయకుండా ఉండాలని దానికి సంబంధించిన టబ్బులను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ప్రజలకు అందజేశారు. అనంతరం ఆమె ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో టీడీపీ హయాంలో దోమలపై దండయాత్ర పెట్టినప్పుడు వైసీపీ నాయకులు నవ్వారనీ, ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేసి ప్రజల కోసం ఎప్పటికప్పుడు ఆరోగ్య శాఖ అధికారులతో పర్యవేక్షిస్తున్నా మన్నారు. వైసీపీ నాయకులకు టిడిపి పై బురద చల్లడం తప్ప వేరే ఏం చేయడం లేదన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అధికారులతో కలిసి స్వచ్ఛ ఆళ్ళగడ్డగా మార్చేందుకు కృషి చేస్తున్నాం అన్నారు. 1392 టిడ్కో గృహాల్లో చాలామంది ఇల్లు లేక బాడుగలకు ఉన్నారని, లబ్ది పొందిన వారేమో ఎక్కడో ఉండి బాడుగలు తీసుకుంటూ హాయిగా ఉన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లలో అర్హత లేని వారు ఇల్లు తీసుకున్నారని తన దృష్టికి వచ్చిందని లబ్ధిదారుల జాబితా తనకు అందజేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 100 మంది నుండి ఎమ్మెల్యే వినతులను స్వీకరించారు. అందులో 90 శాతం మంది ప్రజలు సొంత గృహాలు కావాలని దరఖాస్తు చేసుకున్నారన్నారు. వారికి త్వరలోనే స్వంత గృహాలు కేటాయించి వాటి పత్రాలను స్వయంగా అందజేస్తామన్నారు. టిడ్కో గృహాల సముదాయాన్ని సుందరంగా తీర్చి దిద్దుతానని టిడ్కో గృహాల చుట్టూ ప్రహరీ గోడను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం టిడ్కో గృహ సముదాయం వద్ద కమిషనర్ కిషోర్ తదితర అధికారులతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి, మున్సిపల్ కమిషనర్ కిషోర్, ఇంచార్జ్ శానిటరీ అధికారి బాలస్వామి, కౌన్సిలర్ హుస్సేన్ బాష, టిడిపి నాయకులు చింతకుంట రామశేఖర్ రెడ్డి, బద్రి సుధాకర్ రెడ్డి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా దస్తగిరి స్వామి ఉరుసు

విశాలాంధ్ర - ఆస్పరి: మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో కొలిచేవారికి కొంగు బంగారంగా వెలుగొందుతున్న శ్రీశ్రీ దస్తగిరి స్వామి 269వ ఉరుసు ఉత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాముల వారి మునిమనవళ్లు మున్ తాన్ పీరా సాహెబ్, షంషుద్దీన్ సాహెబ్,అహ్మద్ హుసేన్,సాహెబ్, దాదాపీర్ సాహెబ్,అహీజ్ రహంతుల్లా సాహెబ్, మాసుం పీరా సాహెబ్,రోషన్ పీరా సాహెబ్ లు ఆధ్వర్యంలో దర్గాలో సమాధికి పుష్పాలంకరణ చేశారు. ముందుగా స్వామి వారి అశ్వాన్ని ఊరేగింపుగా నిర్వహించారు. రాత్రి గ్రామపెద్దల సమక్షంలో భక్తిరసములతో కూడిన పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ దస్తగిరి స్వామి ఉత్స వాలను తిలకించేందుకు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వచ్చి ఉరుసును నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ నిర్వాహకులు క్రిష్ణమూర్తి, నర్సిరెడ్డి, వెంకటరామయ్య, కాంతన్నలు ఈ మూడురోజుల పాటు నిర్వహించే ఉరుసు ఉత్సవాల్లో భాగంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా సిఐ మస్తాన్ వలి ఆధ్వర్యంలో బందో బస్తూ నిర్వహించారు. గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్య లో తరలిరావడంతో గ్రామం కిక్కిరిసిపోయింది. రాత్రి పలకలకోళాటం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విచ్చేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిఐ మస్తాన్‌వలి ఆధ్వర్యంలో బందో బస్తూ నిర్వహించారు. సర్పంచ్ శ్యామలమ్మ, ఎంపిటి సిలులక్ష్మి దేవి, వీణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, మనోహర్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి, నాయకులు తిక్కయ్య, డిష్ హనుమంతు,మాజీ సొసైటీ డైరెక్టర్ చిన్నాయప్ప, సొసైటీ సీఈఓ నరసింహులు, కరుణాకర్, యల్లప్ప పాల్గొన్నారు.

గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా, కృష్ణ మాట్లాడుతూ కంబదహాల్ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. గ్రామంలో ఉన్న బోర్లలలో ఒక బోరు పూర్తిగా ఎండిపోయి నీరు రాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వేసవి ఆరంభంలోనే నీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. గ్రామంలో ప్రైవేట్ జనరల్ వాటర్ ప్లాంట్ ద్వారా ప్రజలు నీటిని కొనుగోలు చేసి తాగుతున్నారన్నారు.